క్లుప్తంగా

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక



అభినందిస్తున్న హెచ్‌ఎం డొమినిక్

జ్యోతినగర్: రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎన్టీపీసీ రామగుండం పర్మినెంట్ టౌన్‌షిప్‌లోని సెయింట్ క్లేర్ హైస్కూలు విద్యార్థులు ఎంపికయ్యారు. హైస్కూలు ఆవరణలో శనివారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు ఎస్.కార్తికేయ, హిమాన్షు, పి.సంజనను హెచ్‌ఎం డొమినిక్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రతన్, విజయలక్ష్మి అభినందించారు.

రాష్ట్ర ఒలింపిక్ సంఘం సభ్యుడికి సన్మానం



సన్మానిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

సుల్తానాబాద్: రాష్ట్ర ఒలింపిక్ సంఘం కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సుల్తానాబాద్‌కు చెందిన సిలివేరి మహేందర్‌ను శనివారం కరీంనగర్‌లో ఉమ్మడి జిల్లాకు చెందిన పలు క్రీడా సంఘాల బాధ్యులతో పాటు, కరీంనగర్ జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి బి.శ్రీనివాస్‌గౌడ్ సత్కరించారు. భవిష్యత్‌లో మరిన్ని పదవులు అధిరోహించాలన్నారు. ప్రస్తుతం మహేందర్ జిల్లా జూడో సంఘానికి ప్రధాన కార్యదర్శిగా, సుల్తానాబాద్ క్రికెట్ క్లబ్‌కు కార్యదర్శిగా కొనసాగుతున్నారు. రాష్ట్ర ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి, డీవైఎస్‌వో శ్రీనివాస్‌గౌడ్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్, కరీంనగర్ అర్బన్ జోన్ కార్యదర్శి అంతరి శంకరయ్య, కరీంనగర్ ఎస్‌జీఎఫ్ మాజీ కార్యదర్శి కనకం సమ్మయ్య, ఖోఖో సంఘం బాధ్యులు వంగపల్లి సూర్యప్రకాశ్‌తో పాటు క్రీడా పాఠశాల కోచ్‌లు పాల్గొన్నారు.

క్రిస్మస్ క్యారల్స్ ప్రారంభం



కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు

మంథని: మంథనిలోని సియోను ప్రార్థనా మందిరం ఆధ్వర్యంలో క్రిస్మస్ క్యారల్స్‌ను శనివారం ప్రారంభించారు. మండలంలోని ఆరెంద, మల్లారం, శాస్త్రుల్లపల్లి గ్రామాల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అంకరి కుమార్, వల్లూరి ప్రభాకర్, దూడ మహేశ్, మంథని మార్క్, రాజేశ్, జోసెఫ్, మంథని ప్రసాద్ పాల్గొన్నారు.

గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠాపన



యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ అల్లూరు గ్రామంలో శనివారం గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు. ఉదయం వేదపండితులు శాస్త్రోక్తంగా శ్రీభూలక్ష్మి, శ్రీలక్ష్మి, బొడ్రాయి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవతలను ప్రతిష్ఠించి మహా పూర్ణాహుతి నిర్వహించారు. భక్తులు గ్రామదేవతలకు మొక్కులు చెల్లించారు.

బిల్లులు విడుదల చేయాలి

పెద్దపల్లిరూరల్: ప్రభుత్వ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కె.రంజిత్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన జిల్లా ఐదో మహాసభల్లో ఆయన మాట్లాడారు. మెడికల్, సరెండర్ బిల్లులు, జీపీఎఫ్ బకాయిలు త్వరగా చెల్లించాలని కోరారు. 317 జీవో ద్వారా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు పంపించాలని అన్నారు. మ్యూచువల్‌లో వెళ్లేందుకు దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులకు సర్వీసు కల్పించేలా చర్యలు చేపట్టాలని కోరారు. పీఆర్‌సీ పనులను వేగవంతం చేయించాలని డిమాండ్ చేశారు. నాయకులు గోల్కొండ శ్రీధర్, కాంపల్లి లక్ష్మణ్, గద్దె శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్, కుమార్‌స్వామి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఐసీటీసీ తనిఖీ

పెద్దపల్లిరూరల్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ఐసీటీసీ కేంద్రాన్ని రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసాద్ శనివారం తనిఖీ చేశారు. ఐసీటీసీలోని రికార్డులు పరిశీలించారు. రెఫరల్స్‌పై ఆరా తీశారు. ఐసీటీసీ సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సురేందర్‌రెడ్డి, సూపర్‌వైజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

భారీ యంత్రాల వినియోగం పెంచాలి

• ఆర్జీ–2 జీఎం వెంకటయ్య



రక్షణ ప్రతిజ్ఞ చేస్తున్న జీఎం వెంకటయ్య

గోదావరిఖని: భారీ యంత్రాల వినియోగం పెంచి బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలని ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య ఆదేశించారు. ఓసీపీ–3 కృషిభవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన మల్టీ డిపార్ట్‌మెంట్ టీం సభ్యుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ ఏడాది తీయాల్సిన బొగ్గు ఉత్పత్తి, రాబోయే ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలన్నారు. సంస్థ లక్ష్యాలు, భూగర్భగనుల్లోని యంత్రాల వినియోగం, ఓసీపీల్లో భారీ యంత్రాల పనితీరు పెంచడంపై దృష్టిసారించాలన్నారు. టీం సభ్యులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంస్థ స్థితిగతులను వివరించారు. రూ.కోట్లు వెచ్చించి కొనుగోలు చేసిన భారీ యంత్రాలను పూర్తి పనిగంటలు వినియోగించి రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలన్నారు. అనంతరం రక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు. సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ జీగురు రవీందర్, అధికారుల సంఘం ప్రతినిధి నర్సింహులు, ప్రాజెక్ట్ అధికారి ఎస్.మధుసూదన్, మల్టీ ఎస్‌వోటూ జీఎం ఎం.రాముడు, డీజీఎం (పర్సనల్) ఎస్.అనిల్‌కుమార్, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, ఫైనాన్స్ అధికారి తిరుపతిరెడ్డి, గని మేనేజర్ భారత్‌కుమార్, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, సంక్షేమాధికారి రాజు, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తహసీల్దార్ వకీల్, మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్

పాలకుర్తి: ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల విద్యాధికారి విమల సూచించారు. పాలకుర్తి మండల పరిధిలోని పుట్నూర్ గ్రామశివారులో గల కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఎస్‌వో స్వరూపతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

వసతి గృహాల సందర్శన

కాల్వశ్రీరాంపూర్: ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తహసీల్దార్ ఎండీ వకీల్, మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని, కేజీబీవీ వసతి గృహాలను ఆయన సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వార్డెన్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి, డీటీ శంకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, ఆర్‌ఐలు మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

కస్తూరిబా బాలికల పాఠశాల తనిఖీ

రామగిరి: మండలంలోని పన్నూర్ గ్రామంలోని కస్తూరిబా బాలికల పాఠశాలను శనివారం ఎంపీడీవో శైలజారాణి తనిఖీ చేశారు. వంటలు, కూరగాయలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. పంచాయతీ కార్యదర్శి ప్రేమలత ఉన్నారు.

మానవత్వం చాటిన ప్రభుత్వ విప్

• రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళను ఎస్కార్ట్ వాహనంలో ఆస్పత్రికి తరలింపు



ఎస్కార్ట్ వాహనంలో మహిళను ఆస్పత్రికి పంపిస్తున్న విప్ లక్ష్మణ్‌కుమార్

ధర్మారం: మండలంలోని పెర్కపల్లికి చెందిన అచ్చె యశోద మండలంలోని కటికెనపల్లి రైతువేదిక సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడింది. అటుగా వెళ్తున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ వెంటనే తన ఎస్కార్ట్ వాహనంలో గాయపడిన మహిళను ఆసుపత్రికి తరలించారు. ధర్మారం నుంచి యశోద తన కూతురు అశ్వితతో కలిసి స్కూటీ వాహనంపై పెర్కపల్లికి వస్తుండగా కటికెనపల్లి రైతువేదిక వద్దకు రాగానే వెనుక నుంచి వస్తున్న కారు స్కూటీని ఓవర్‌టేక్ చేసింది. ఈక్రమంలోనే కారు ముందుకు సడెన్‌గా కుక్కలు రావటంతో సడెన్ బ్రేక్ వేయడంతో స్కూటీ కారును ఢీకొన్నది. ఈ ఘటనలో స్కూటీ వెనుక కూర్చున్న యశోదకు తీవ్రగాయాలు కాగా అశ్వితకు స్వల్ప గాయాలయ్యాయి. మల్లాపూర్ గురుకులం విద్యాలయం సందర్శనకు వెళ్లి ధర్మారం వైపు వస్తున్న ప్రభుత్వ విప్ గమనించి యశోదను తన ఎస్కార్ట్ వాహనంలో ఆసుపత్రికి తరలించారు.

విద్యార్థుల మెస్ చార్జీలు పెంచడం హర్షణీయం

గోదావరిఖనిటౌన్: స్థానిక సప్తగిరికాలనీలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో శనివారం న్యూకామన్ డైట్ మెనూ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం మెస్ చార్జీలను పెంచడం హర్షనీయమన్నారు. జెడ్పీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.నరేందర్, పాఠశాల ప్రిన్సిపాల్ గుల్బం శ్రీధర్, నాయకులు ఎండీ ఆసిఫ్, ఎండీ అబిద్, ఇస్మాయిల్ పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని సప్తగిరికాలనీలో గల మహాత్మా జ్యోతిబాపూలే బాలుర, బాలికల వసతి గృహాల్లో శనివారం న్యూ కామన్ డైట్ మెనూను రామగుండం కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి ప్రారంభించారు. పాఠశాల బాధ్యులు కవితరెడ్డి, రజిత, శిరీష, ఝాన్సీ, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ శాంతినగర్‌లోని తెలంగాణ మైనారిటీ జూనియర్ కళాశాలలో శనివారం రామగుండం తహసీల్దార్ జి.కుమారస్వామి కామన్ డైట్ మెనూ ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ సిరాజ్‌బేగ్, కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి పాల్గొన్నారు.

ఆశావర్కర్ల బస్‌యాత్ర విజయవంతం చేయాలి

ధర్మారం: ప్రభుత్వం ఆశావర్కర్లకు వేతనం పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశావర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 17న జిల్లా కేంద్రానికి వస్తున్న బస్‌యాత్రను విజయవంతం చేయాలని ఆశావర్కర్లు కోరారు. మండల కేంద్రంలో శనివారం పోస్టర్ విడుదల చేశారు. ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు జ్యోతి, నాయకులు స్వప్న, మంజుల, సుజాత, సంధ్య, రజిత పాల్గొన్నారు.

కమాన్‌పూర్: ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో ఈ నెల 17న సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టే బస్సుయాత్ర విజయవంతం చేయాలని మండల కేంద్రంలో ఆశావర్కర్లు పోస్టర్ ఆవిష్కరించారు. జ్యోతి, అమృత, రమ, విజయ, గౌతమి, శ్యామల, లావణ్య, స్వప్న, కృష్ణవేణి, మల్లేశ్వరి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• సుల్తానాబాద్ కోర్టుకు ఎస్‌బీఐ వాటర్ ఫ్రిడ్జ్ వితరణ

సుల్తానాబాద్: సుల్తానాబాద్ కోర్టు కక్షిదారులకు మంచి నీరు సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఎస్‌బీఐ సుల్తానాబాద్ శాఖ అందించిన వాటర్ ఫ్రిడ్జ్‌ను శనివారం జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ ప్రారంభించారు. వాటర్ ఫ్రిడ్జ్ ఏర్పాటుకు సహకరించిన ఎస్‌బీఐ మేనేజర్ మహేశ్ చంద్రను జడ్జి దుర్గం గణేశ్‌తో పాటు బార్ అసోసియేషన్ న్యాయవాదులు అభినందించారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్ సహకారంతో వాటర్ ఫ్రిడ్జ్‌లో మంచి నీరు సౌకర్యం కల్పిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు తెలిపారు.

• బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేత

ముత్తారం: మండలంలోని ఓడెడ్ గ్రామానికి చెందిన అల్లాడి సంపత్‌రావు కిడ్నీ సమస్యతో నిమ్స్ ఆస్పత్రిలో చేరాడు. కాగా చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.2.50లక్షల విలువ గల ఎల్‌వోసీని బాధిత కుటుంబానికి అందజేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తెలిపారు.

• కారును ఢీకొన్న ట్రక్కు

జ్యోతినగర్: స్థానిక ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్ గేట్ రాజీవ్ రహదారిపై వెళ్తున్న కారు వెనుక భాగాన్ని ట్రక్కు శనివారం ఢీకొన్నది. కరీంనగర్ వైపు వెళ్తున్న ట్రక్కు అదే మార్గంలో వెళ్తున్న కారును టీటీఎస్ గేట్ క్రాస్‌రోడ్ వద్ద వెనుక భాగంలో ట్రక్కు ఢీకొన్నది. కారులో ఉన్నవారు తృటిలో ప్రమాదం నుంచి బయటపడ్డారు. రోడ్డుపై నిలిచిన ట్రక్కును పోలీసులు తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

• విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

ధర్మారం: మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన బుర్ర ప్రకాశ్‌కు చెందిన ఆవు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందింది. బుర్ర ప్రకాశ్ తన ఆవులను మేత కోసం తీసుకెళ్లాడు. అందులో ఒక ఆవు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న పచ్చి మేత కోసం వెళ్లగా విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

• ముగిసిన దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవాలు

మంథని: మంథనిలోని దత్తాత్రేయ స్వామి ఆలయంలో శనివారంతో దత్త నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించారు. చివరిరోజు హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.

• హామీలను అమలు చేస్తున్నాం

మంథని: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని మంథని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మంథని ప్రాంతంలో అల్లర్లు చెలరేగేలా పుట్ట మధు మాట్లాడుతున్నారని ఆయనపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఐలి ప్రసాద్, నాయకులు ఎరుకల ప్రవీణ్, కొత్త శ్రీనివాస్, వొడ్నాల శ్రీనివాస్, మంథని సత్యం ఉన్నారు.

• దళారులపై చర్యలు తీసుకోవాలి

జ్యోతినగర్: ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్టులో కాంట్రాక్టర్ ఉద్యోగ నియామకాలకు డబ్బులు వసూలు చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్న దళారులపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలోని యూనియన్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్, గీట్ల లక్ష్మారెడ్డి, రాఘవరెడ్డి, యాకూబ్, మల్లేశ్, షమీం, శంకర్, కనకయ్య, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

• అవకతవకలపై విచారణ చేపట్టాలి

రామగిరి: ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులందరిపై చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్ డిమాండ్ చేశారు. మండలంలోని నాగెపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. రైతులకు న్యాయం జరిగేవరకు రైతుల పక్షాన బీఆర్‌ఎస్ పోరాటం చేస్తుందన్నారు. మండల అధ్యక్షుడు రవీందర్, రైతుబంధు అధ్యక్షుడు కుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ ఓదెలుయాదవ్, నాయకులు భాస్కర్, శంకర్, ప్రసాద్, శ్రీని వాస్, ప్రభాకర్, శ్రీనివాస్, సుధాకర్ పాల్గొన్నారు.

• టీబీపై అవగాహన సదస్సు

పాలకుర్తి: మండలంలోని బామ్లానాయక్‌తండా గ్రామంలో శనివారం టీబీపై స్థానికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సూపర్‌వైజర్ గోపికృష్ణ, ఏఎన్‌ఎం లలిత, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

• సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు సీపీఐ మద్దతు

పెద్దపల్లిరూరల్: రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక దీక్షకు సీపీఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు జిల్లా కార్యదర్శి సదానందం ప్రకటించారు. శనివారం దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు.

• ముందస్తు క్రిస్మస్ వేడుకలు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని క్రిస్టియన్ కాలనీలో శనివారం పులిపాక అబ్రహం–ఆశాకిరణ్ దంపతుల ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రచయిత, పాస్టర్ పల్లె శాంతిరాజ్ మాట్లాడారు. అనంతరం అభిలాష కిరణ్, రమ, ప్రణీత క్రైస్తవ భక్తి గీతాలు ఆలపించగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వార్డు కౌన్సిలర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల రైతుబజార్



కూరగాయలు విక్రయిస్తున్న చిన్నారులు

జ్యోతినగర్: 'తాజా తాజా కూరగాయలు కొనండి.. మా పెరట్లో పండించిన తాజా కూరగాయలు అండి' అంటూ చిన్నారులు రైతుబజార్‌లో కూరగాయలు విక్రయించారు. ఎన్టీపీసీ రామగుండం అకడమిక్స్ హైట్స్(బచ్‌పన్ స్కూల్)లో చిన్నారులు శనివారం రైతుబజార్ ఏర్పాటు చేసి కూరగాయలు విక్రయించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు శ్రీధర్, లావణ్య, ప్రిన్సిపాల్ అయేషా మాట్లాడారు. చిన్నారులు ఉత్సాహంగా కూరగాయలు విక్రయించారు.

కార్మిక సంఘాల ప్రతినిధులను నియమించాలి

గోదావరిఖని: కనీస వేతనాలు నిర్ణయించే కమిటీలో కార్మిక సంఘాల ప్రతినిధులను నియమించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ.కృష్ణ కోరారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కనీస వేతనాల కమిటీ చైర్మన్‌ను మాత్రమే నియమించి సభ్యులను నియమించకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. నాయకులు ఇ.నరేశ్, బి.అశోక్, చిలుక శంకర్, ఈ.నరేశ్, ప్రధాన కార్యదర్శి బి.అశోక్, ఉపాధ్యక్షుడు చిలుక శంకర్, జిల్లా నాయకులు మల్యాల దుర్గయ్య, ఎడ్ల రవికుమార్, ఐ.సాంబయ్య, ప్రవీణ్, నరసయ్య పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ఓదెల: మండల కేంద్రంలో ఉచిత గుండెవ్యాధి నిర్ధారణ శిబిరాన్ని శనివారం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రారంభించారు. మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్, లయన్స్‌క్లబ్ విజన్‌కేర్ అధ్యక్షుడు పూదరి దత్తాగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో మొత్తం 315మంది బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి



మాట్లాడుతున్న ముత్యంరావు

పెద్దపల్లిరూరల్: మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయడంతో పాటు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎరవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో శనివారం ఆరెపల్లి సత్తయ్య అధ్యక్షతన జరిగిన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం 18న విధులు బహిష్కరించి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ ఆఫీసుల ఎదుట నిరసన దీక్షలు చేయాలని, 19న చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.



జ్యోతినగర్: వస్తువులను తరలించే ఆటో ట్రాలీలో కార్మికులను తరలించకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని పాటించడం లేదని ఈ ఫొటో చూస్తే అర్థమవుతుంది. ఎన్టీపీసీ రామగుండం రాజీవ్ రహదారిపై వలస కార్మికులను నంబరు సైతం లేని ఆటో ట్రాలీలో ఎక్కువ మందిని తీసుకుని పని స్థలాలకు చేరవేస్తున్నారు. సంబంధిత రవాణా శాఖ అధికారులు దృష్టిసారించి ఇలా అనుమతి లేని వాహనాలపై కార్మికులను తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు



పోటీల్లో పాల్గొన్న మహిళలు

గోదావరిఖని: సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో భాగంగా శనివారం ఆర్జీ–2 ఏరియాలోని మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించారు. బాల్‌త్రో, బాంబ్ ఇన్‌సిటీ, బాల్ క్యాచింగ్, క్రాస్ ద లైన్ తదితర పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఈ నెల 23న జరిగే వేడుకల్లో బహుమతులు అందజేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. స్పోర్ట్స్ సూపర్‌వైజర్ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఉద్యోగి తప్పకుండా రక్షణ సూత్రాలు పాటించాలి



కార్మికులకు బహుమతి అందజేస్తున్న జీఎం ఎన్.సుధాకర్‌రావు, కన్వీనర్ బైద్య

రామగిరి: ప్రతీ కార్మికుడు, ఉద్యోగి రక్షణ సూత్రాలు తప్పనిసరిగా పాటించాలని ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావు ఆదేశించారు. 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకుని శనివారం ఓసీపీ–2లో నిర్వహించిన కార్యక్రమంలో తనిఖీ బృందం కన్వీనర్ బైద్యతో కలిసి జీఎం పర్యటించారు. అనంతరం జీఎం మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగి రక్షణ పరికరాలైన బూట్లు, హెల్మెట్, రేడియం జాకెట్ యూనిఫాం తప్పనిసరిగా ధరించాలన్నారు. రక్షణతో కూడిన ఉత్పతి సాధించాలని సూచించారు. తనిఖీ బృందం కన్వీనర్ మాట్లాడుతూ ఉద్యోగులు అనుక్షణం విధుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. వివిధ ట్రేడ్ టెస్ట్‌లలో విజేతలుగా నిలిచిన ఉద్యోగులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం గని లోపలికి వెళ్లి చేపడుతున్న భద్రతా చర్యలను పరిశీలించారు. వివిధ రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఆర్జీ రీజియన్ సేఫ్టీ జీఎం కె.హెచ్.ఎన్.గుప్తా, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, ప్రాజెక్టు అధికారి సీ.హెచ్.వెంకటరమణ, ఏరియా సేఫ్టీ అధికారి రామ్మోహన్, ప్రాజెక్టు ఇంజనీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామరావు, తనిఖీ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కుటుంబ సభ్యులకు ఆటల పోటీలు

రామగిరి: సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్జీ–3, ఏపీఏ ఏరియా సింగరేణి ఉద్యోగుల మహిళలకు ఆటల పోటీలు నిర్వహిస్తామని ఆర్జీ–3 పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం ఒక ప్రకటనలో తెలిపారు. 18న రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సీఈఆర్ క్లబ్‌లో సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలకు ఆటల పోటీలు, 19న జీఎం కార్యాలయంలో మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. 20న సెంటినరికాలనీ డిస్పెన్సరీ ప్రాంగణంలో సింగరేణి ఉద్యోగుల కుటుంబాల చిన్నారులకు వెల్ బేబీ షోలు, స్థానిక కమ్యూనిటీ హాల్‌లో దీపాలంకరణ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. వెల్ బేబీ షోలో పాల్గొనే వారు డిస్పెన్సరీ కార్యాలయంలో చిన్నారుల టీకా కార్డుతో పాటు, ఉద్యోగి గుర్తింపు కార్డు అందజేసి నమోదు చేసుకోవాలని సూచించారు. ఉత్తమ పర్యావరణ హిత గృహాలంకరణ పోటీల్లో పాల్గొనేవారు 19 సాయంత్రం 5గంటల లోపు జీఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో సంప్రదించి వారి పేరు, క్వార్టర్ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. 23న సెంటినరికాలనీ రాణిరుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్న సింగరేణి ఆవిర్భావ దినోత్సవం వేడుకలకు సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపిక



డీఈవో మాధవి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న రాంచరణ్

రామగిరి: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌లో సెంటినరికాలనీ వాణి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యారు. ఈ నెల 11, 12, 13వ తేదీల్లో ఆర్‌బీవీపీ, ఇన్‌స్పైర్ సంయుక్తంగా ఎన్టీపీసీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో సత్తా చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రిసోర్స్ మేనేజ్‌మెంట్ రైతు కాంతి విభాగంలో పదో తరగతి విద్యార్థి ఆర్.సహస్ర, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగంలో తొమ్మిదో తరగతి విద్యార్థులు ఆర్.ఉమేశ్, జి.సాయి రాహుల్, నాచురల్ ఫార్మింగ్ విభాగంలో జి.రినేశ్ ప్రథమ స్థానంలో నిలిచారు. ట్రాన్స్‌ఫోర్ట్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో ఎం.హర్ష ద్వితీయ స్థానంలో నిలిచారు. డీఈవో మాధవి చేతులమీదుగా మెమెంటోలు అందుకున్నారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ దాసరి మనోహర్‌రెడ్డి తదితరులు అభినందించారు.

బేగంపేట విద్యార్థికి ద్వితీయ స్థానం

మండలంలోని బేగంపేట ప్రభుత్వ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి ఇల్లందుల రాంచరణ్ జిల్లాస్థాయి విజ్ఞాన ప్రదర్శనలో ద్వితీయ స్థానంలో నిలిచాడు. జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్లాస్టిక్ నుంచి పెట్రోల్, డీజిల్ తయారు చేసే విధానాన్ని రూపొందించాడు. కలెక్టర్ కోయ శ్రీహర్ష, డీఈవో మాధవి పలువురు అధికారులు రాంచరణ్‌ను అభినందించారు.